## బోడెపూడి భవన్‌లో

# సావిత్రి బాయి పూలే జయంతి

**మధిర, కెరటం న్యూస్**

సంఘ సంస్కర్త ఉపాధ్యాయిని, రచయిత్రి సావిత్రిబాయి పూలే 193 జయంతి మరియు మహిళా ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా బుధవారం మధిర బొడిపుడి భవన్ లో వేడుకలను ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించిన సీపీఎం పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు ఆమె చేసిన అనేక సేవ కార్యక్రమాలను కొనియాడారు. ఈ సీపీఎం పార్టీ మధిర పట్టణ కార్యదర్శి మండవ ఫణీంద్ర కుమారి, సీఐటీయూ జిల్లా ఉపధ్యక్షుడు శీలం నరసింహారావు, తెలబ్రోలు రాధ కృష్ణ,పడకంటి మురళి, మద్దాల ప్రభాకర్, వడ్రాణపు మధు, నరసింహారావు, తదితరులు, పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన

# కాంగ్రెస్ నేతలు







## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన

# టీఎన్జీఓస్ సంఘం



**కెరటం న్యూస్, ఖమ్మం ప్రతినిధి**

టీఎన్జీఓ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్.అఫ్జల్ హసన్, ఆర్.వి.ఎస్. సాగర్ ల ఆధ్వర్యంలో జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కని సహచర ఉద్యోగులతో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఉప ముఖ్యమంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను, కల్లూరు, సత్తుపల్లి, మధిర యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు సవర్జన్ పాల్, నరేష్, విజయ్‌ప్రకాష్, కృష్ణ, సుదర్శన్ మల్లారెడ్డి మహిళవిభాగం జిల్లా అధ్యక్షురాలు శాబసు జ్యోతి, మెడికల్ ఫోరం అధ్యక్షులు బుద్దా రామకృష్ణ, హాస్పిటల్ ఫోరం అధ్యక్షులు ఫిరంగి శ్రీను, ఇరిగేషన్ మెయింటెనెన్స్ ఫోరం కార్యదర్శి రమణారెడ్డి, ఏఈఓ ఫోరం అధ్యక్షులు నాగుల్ మీరా, జిల్లా బాధ్యులు పాషా, సరోజిని, అరుణ, అఖిల, పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్కకు పలువురు ఉద్యోగులు ఆత్మయ అభినందనలు తెలియజేశారు.

